# నేను మీ సేవకురాలిని: పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :** నేను మీ సేవకురాలిని అని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి ఎంపిడి కార్యాలయం ఆవరణలో గురువారం మండల వైకాపా కన్వీనర్ బొమ్మ నరవిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపిడిఓ శివశంకరప్ప అధ్యక్షతన వాలంటీర్లకు సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర అవార్డులతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యేందుకు వెల్దుర్తికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఎంపిడిఓ కార్యాలయం వద్ద బొమ్మనరవిరెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు ఘనంగా స్వాగతం పలికారు. అధికారులు సైతం పూలబోకె అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ జగనన్న వాలంటీర్లను తులసిమొక్కలతో పోల్చడాన్ని గుర్తుచేశారు. రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామసచివాలయం ద్వార వాలంటరీ వ్యవస్థ ఏర్పాటుచేసి అర్హులైన వారికి ఇంటివద్దకే చేరుస్తున్నారన్నారు. దాదాపు 125సార్లు జగనన్న సంక్షేమపథకాలకు సంబంధించి బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల, అన్నదమ్ముల బ్యాంక్ ఖాతాలకు నేరుగా అందించడం జరుగుతుందన్నారు. గతంలో ఇలా ఉండేదా అని ఎమ్మెల్యే అన్నారు. భీమిలి, దెందలూరు సభలు చూసిన ప్రతిపక్షపార్టీల నాయకులు బెంబెలెత్తిపోతున్నారన్నారు. ఇటీవల రాయలసీమలోని అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం సభతో ఎంతమంది పొత్తులు పెట్టుకున్న రాబోవు ఎన్నికల్లో ఇక గెలవలేమని ప్రతిపక్షపార్టీ నాయకుడు చంద్రబాబునాయుడుకు అర్థం అయ్యిందన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రతిపక్షాలు సంక్షేమ పథకాలకు అడ్డుకట్ట వేయాలని అడుగడుగునా అడ్డుపడిన నిరుపేదల సంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పథకాలను అమలు చేస్తూ ప్రజల హృదయాల్లో నిలిచిపోయందన్నారు. ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. పసుపుకుంకుమ పేరుతో చంద్రబాబునాయుడు మహిళలను ముంచితే నేడు జగనన్న 25వేల కోట్లు పొదుపు మహిళలకు చెల్లించడం జరిగిందన్నారు. నాడు తెదేపా ప్రభుత్వంలో సంక్షేమపథకాలు జన్మభూమి కమిటీ ద్వార అందరికి ఇవ్వకుండా వారి అనుచరులకే ఇచ్చేవారన్నారు. నేడు కులం, మతం, పార్టీలు చూడకుండా ప్రతి ఒక్కరికి అర్హతను బట్టి ఇవ్వడం జరిగిందన్నారు. ఏదైనా సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు రాని వారికి 6 నెలల కాలంలో మరల అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. కరోనా సమయంలో వాలంటీర్ల సేవలు ఎనలేనివన్నారు. రాబోవు ఎన్నికల్లో గెలవాలని ప్రతిపక్షాల దొంగల ముఠా బయలుదేరిందని వారిని మనమంతా తరిమి కొట్టేందుగా సిద్దంగా ఉండాలని ఎమ్మెల్యే వైకాపా నాయకులకు, కార్యకర్తలకు సూచించగా మేము సిద్ధం అని అన్నారు. ప్రక్క రాష్ట్రాలు మన సంక్షేమ పాలనను చూస్తున్నాయన్నారు. నేటి వాలంటీర్లు రాబోవు కాలంలో ప్రజలకు సేవ చేసే నాయకులన్నారు. వాలంటీర్లు సైతం మాట్లాడుతూ తాము ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న తరుణంలో వారు సంతోషంతో ముఖ్యమంత్రి జగనన్నను, తమకు సేవచేస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవిని మళ్లి గెలిపించుకుంటామంటున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా మండడలంలోని వాలంటీర్లకు ఆ గ్రామ వైకాపా నాయకులతో కలిసి సేవామిత్ర, సేవారత్న, సేవా వజ్ర అవార్డులు, ప్రశంసాపత్రాలను అందించి శాలువతో సన్మానం చేశారు. ముందుగా మండలంలోని చెరుకులపాడు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో మధ్యాహ్నభోజనాన్ని తనిఖీచేసి విదా ర్థులతో ముచ్చటించగా మధ్యాహ్నభోజనంలో నాణ్యమైన రుచికరమైన వంటకాలు పెడ్తున్నారని విద్యార్థుల ద్వార తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శివశంకరప్ప, ఇఓఆర్డీ నరసింహులు, మండల వైకాపా కనీ ్వనర్ బొమ్మనరవిరెడ్డి, జడీ ్పటిసి దాదిపోగు సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజదేవ రాజ్, ఆర్ఐ మస్తాన్, ఇఓ నాగేశ్వరరావు, ఎంపిటిసి నాయకంటి చిట్టెమ్మ, వెల్దుర్తి మండల వ్యవసాయ సలహామండలి ఛైర్మెన్ కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, వైకాపా నాయకులు మల్లెపల్లి సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, బొమ్మిరెడ్డిపల్లి మధుసూధన్‌రెడ్డి, అల్లుగుండు శ్రీరాంరెడ్డి, రామళ్లకోట రాధాక్రిష్ణారెడ్డి, బోయినపల్లి అశోక్‌కుమార్‌రెడ్డి, నర్సాపురం క్రిష్ణారెడ్డి, బోగోలు వెంకటరామిరెడ్డి, వెంకటనాయుడు, జి. యస్. ఆరిఫ్, రాజు, దేవరాజు, డేవిడ్, కేశవ్, సీతారామయ్య, శేఖర్‌చౌదరి, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సెబ్ దాడుల్లో పట్టుబడిన వాహనాలు వేలం..

:- వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.3.80 లక్షలు ఆదాయం..



**కోసిగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** అక్రమ మద్యం రవాణాలో పట్టుబడిన వివిధ ద్విచక్ర వాహనాలను సెబ్ కర్నూలు జిల్లా సెబ్ సూపరింటెండెంట్ రవికుమార్ ఆదేశాల మేరకు, జిల్లా అసిస్టెంట్ సూపరింటెండెంట్ వినోద కుమార్ నేతృత్వంలో వేలం పాటలకు గురువారం కోసిగి సెబ్ అధికారులు సెబ్ సర్కిల్ కార్యాలయం ఆవరణంలో వేలం వేసారు.. స్థానిక సెబ్ సర్కిల్ కార్యాలయ ఆవరణంలో సెబ్ సిఐ మహబూబ్‌బాష, ఎస్ఐ రమేష్‌బాబుల ఆధ్వర్యంలో అక్రమ మద్యం రవాణాలో పట్టుబడిన వాహనాలలో 28 ద్విచక్ర వాహనాలను వేలం వేయడం జరిగింది.. వాహనాలను వేలం పాటలలో కొనుగోలు చేసేందుకు వందలాది మంది పాల్గొని వేలం పాటలు పాడారు..కాగా ఈ వేలం పాటల్లో కొన్ని ద్విచక్ర వాహనాలను వేలం వేయగా అందులో 28 వాహనాలను వేలం పాటల్లో పాటదారులు కైవసం చేసుకున్నారు.. ఇక ఈ వేలం పాటలకు సంబందించి జిఎస్‌టితో కలిపి ప్రభుత్వానికి రూ.3.80 లక్షలు వచ్చినట్లు అధికారులు తెలిపారు..ఈ వేలం కార్య క్రమంలో సెబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## 25న అవోపా ఆధ్వర్యంలో ఉచిత రక్తనాళాల వైద్య పరీక్షా శిబిరం

– ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కాకుబాళ్ నగేష్



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి22, ప్రభాతవార్త;** ఆదోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏషియన్ వాస్కులర్ ఆస్పత్రి వారి సహకారంతో ప్రముఖ ఎన్నారై కాకుబాళ్ నగేష్ సౌజన్యంతో ఉచిత రక్తనాళాల పరీక్షా శిబిరం ఈనెల 25వ తేదీన ఆదోనిలోని వాసవీ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు ఆదోని పట్టణ అవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. ఈ మేరకు గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ శిబిరంలో ఎన్నో రకాల రక్తనాళాల లక్షణాలకు సంబంధించి వ్యాధులకు, నొప్పిరావడం, నయం కాని పుండ్లు, సిరి పుండ్లు, కాళ్లల్లో రక్త సరఫరా లేకపోవడం, బోదకాలు, ఉబ్బిన రక్తనాళాలు కనబడడం లాంటి ఎన్నో వ్యాధులకు ఉచిత వాస్కులర్ సర్జన్ కన్సల్టేషన్, అవసరమైన ప్రతిఒక్కరికి రూ.4500 విలువైన వైద్య పరీక్షలు ఉచితంగా జరిపి వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతారని, ఈ శిబిర దాతలు, సౌజన్యకర్తలు అందరికోసం ఆదోని కోసం పరితపిస్తున్న కాకుబాళ్ నగేష్ తెలిపారు. ఇప్పటికే అవోపా తరపున 15 మెడికల్ క్యాంపులు ఉచితంగా చేశామని, ఇలాంటి వాస్కులర్ క్యాంపు ఇది మూ డోదని చెప్పారు. ఇలాంటి క్యాంపు వల్ల ఎంతోమది నయం కానీ వ్యాధులకు పరిష్కారం కనుక్కొని వ్యాధిని నివారించుకొని ఆరోగ్యవంతులు అవుతున్నారని సెక్రటరీ మిరియాల శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రంలో అవోపా సెక్రటరీ శ్రీధర్, ముఖ్య సలహాదారులు డైమండ్ రఘు, ట్రెజరర్ రఘు, ఉపాధ్యక్షులు ప్రతాప్, ఈరన్నశెట్టి, రంగ, మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు సంగీత, మమతాశ్రీ ట్రెజరర్ హిమబిందు, గీత తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటిపై ప్రత్యేక దృష్టి



**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామంలో చెడిపోయిన తాగు నీటి బోరుకు ప్రజల విజ్ఞప్తి మేరకు గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి గురువారం మరమత్తులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం వచ్చినందున గ్రామంలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రజలు తాగునీటిని వృధా చేయకుండ అవసరాలకు అనుగుణంగా పొదుపుగా వాడుకోవాలని ఆయన కోరారు. ఏ కాలనీలోనైనా తాగునీరు రాకపోతే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు సూచించారు. మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించడంతో పాటు లీకేజీ అయిన పైపులైన్‌లను సైతం మరమత్తులు చేయడం జరిగిందని భవిష్యత్తులో కూడా గ్రామస్తులకు తాగునీటి సమస్య లేకుండ ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివి



**నంద్యాల టెక్కో, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వాలంటీర్లు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నంద్యాల మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎండీఓ సౌభాగ్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలంటర్లీ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్‌బాషాలు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని 255 వాలంటీర్లుకుగాను 239మందికి సేవామిత్ర, ఇద్దరికి సేవా రత్న, ఇద్దరికి సేవా వజ్ర పురస్కారాలను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలన్న సత్సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కరోనా సమయంలో సాయం చేసేందుకు కుటుంబ సభ్యులే దూరంగా ఉంటూ భయపడే సమయంలో వాలంటీర్లు మేమున్నామంటూ ముందుకు వచ్చి ప్రజలకు సేవలు అందించడం మరువలేనిదన్నారు. ప్రభుత్వ పథకాల కోసం గత ప్రభత్వాల హయాంలో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని కాని నేడు పురసేవలను వారి సొంత గ్రామాల సచివాలయాల్లో వాలంటీర్ల ద్వారా ప్రజలకు సేవలను చేరువ చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి మార్పు ఏప్రభుత్వం తీసుకురాలేదని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే తీసుకొచ్చారని చెప్పడానికి గర్వపడుతున్నామన్నారు. పురస్కారాలు అందుకున్న వాలంటీర్లు మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవలందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ ఛైర్మెన్ పీపీ.నాగిరెడ్డి, ఏపీపీఎస్సీ సభ్యుడు సిద్దం శివరాం, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ మహేశ్వరరెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ పాషా, ఎంపీటీసీలు, సర్పంచులు, వైసీపీ నాయకులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో తెదేపా విజయం ఖాయం

:- ముస్లిం మైనార్టీ నాయకులు ఉమ్మిసలీం



**ఆదోని, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు ఉమ్మిసలీం అన్నారు. గురువారం పట్టణంలోని పరిసామొహల్లా 19వ వార్డులో ఆయన పర్యటించారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు రానున్న ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను స్థానిక ప్రజలకు ఆయన వివరించారు. మహాశక్తి, తల్లికి వందనం పేరుతో పేద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ప్రతి ఏడాది రూ.15వేలు చొప్పున నగదును నేరుగా వారి ఖాతాలో వేస్తామన్నారు. ఆడబిడ్డ నిధి కింద 18ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500లు నేరుగా వారి ఖాతాలోకి జమ చేయనున్నారని, దీపం పథకం కింద ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, యువగళం కింద 20లక్షల మంది యువతకు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తెచ్చి వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద భాదిత రైతులకు ఆర్థిక సహాయం

**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి మూడు గడ్డివాములు దగ్ధమై రూ.లక్ష దాకా ఆస్తినష్టం జరిగిన విషయం తెలుసుకున్న మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ భాద్యులు పాలకుర్తి తిక్కారెడ్డి తనయుడు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్‌రెడ్డి అగ్నిప్రమాదం జరిగిన రైతులు మజ్జిగ చిన్న హనుమంతు, బోయ గుంటప్పలకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేశారు. అధైర్య పడొద్దని తిక్కారెడ్డి మీ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటారని భాదిత కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టియు కన్వినర్ దశరథరాముడు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, ఎంపిటిసి సభ్యులు, సత్యన్న, నరసయ్య, లారీ రంగన్న, తెలుగు యువత చెన్నకేశవ, వీరేష్, లాజరు, రంగన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు పాకాశాలకు అల్యూమినియం పాత్రలు విరాళం




**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి 22, ప్రబాతవార్త :** శ్రీశైలక్షేత్రంకు లడ్డు పాకాశాలకు అల్యూమినియం మరియు స్టీల్ పాత్రలను బి.పర్వతయ్య, వివిన్ డ్రగ్స్ అండ్ ఫార్మసిస్టికల్ లిమిటెడ్, హైదరబాద్ వారు విరాళంగా అందజేసారు. గతంలో కూడా వీరు లడ్డు తయారికి సిల్వరు మరియు స్టీల్ పాత్రలను అందజేయడం జరిగింది. వీటిని లడ్డు ప్రసాద తయారీ పర్యవేక్షకులు రవికుమార్, సీనీయర్ అసిస్టేంట్ రాజుకు అందజేయడం జరిగింది. వీటివిలువ సుమారు రూ. 3లక్షలకు పైగా ఉంటుందని దాతలు తెలిపారు.

## 27న తలనీలాలు, టెంకాయల వేలంపాట

**పత్తికొండ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పులికొండ గ్రామంలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో ఈ నెల 27వ తేదీన తలనీలాలు, టెంకాయలు మరియు స్వామి వారి ఫోటోలు, గాజులు, బొమ్మలు వేయబడునని కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున గ్రామపెద్దలు, గ్రామస్తులు వేలంపాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

## బనగానపల్లె మండల ఏపీయుడబ్ల్యూజే నూతన కార్యవర్గం ఎన్నిక



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల ఏపీయు డబ్ల్యూజే నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నంద్యాల జిల్లా ఏపీయుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు, బనగానపల్లె నియోజకవర్గ వార్త ఇన్‌చార్జ్ ఎన్. రామదానంరెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు, 99టీవీ షేక్ మదార్ సాహెబ్‌ల ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బనగానపల్లె మండల అధ్యక్షులుగా బిగ్‌టీవీ సయ్యద్ ఉసేన్, ప్రధాన కార్యదర్శిగా విశాలాంధ్ర గుండం హరికృష్ణారెడ్డి, గౌరవాధ్యక్షులుగా ప్రీలాన్ జర్నలిస్ట్ యు. రాజశేఖర్, గౌరవసలహాదారులుగా మదన్ న్యూస్ ఛానల్ మదన్‌మోహన్, ఉపాధ్యక్షులుగా స్వాతికిరణం సాగర్, వార్తరూరల్ జి. వి. సుబ్బయ్య, పల్లెవెలుగు బాషా, కోశాధికారిగా ఎక్స్‌ప్రెస్ న్యూస్ జె.కిరణ్, సహాయ కార్యదర్శిగా తెలుగుప్రభ పరమేశ్వరరెడ్డి, దాట్ల జానకిరామ్ యాదవ్, సహాయ కోశాధికారిగా పీఎం9 బాషా, ప్రచార కార్యదర్శి అంకురం కె. నాగేంద్ర ప్రసాద్, కార్యవర్గ సభ్యునిగా సీనియర్ జర్నలిస్ట్ వెంకటేశ్వరరెడ్డి, విశ్వనాథరెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రభ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూపాల్‌యాదవ్, మెట్రో పరమేష్, హెచ్‌ఎంటీవీ రమణ, ఏపీయుడబ్ల్యూజే కోవెలకుంట్ల మండల అధ్యక్షులు, ఐన్యూస్ గుర్రప్పలు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని ప్రలి ఒక్కరు అనుసరించాలి



**కొత్తపల్లి, పిబ్రవరి, 22, ప్రభాతవార్త :** ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు అనుసరించాలని ఆత్మకూరు సీఐ నాగభూషన్ అన్నారు. ఆయన గురువారం మండలంలోని దుద్యాల గ్రామంలో కొత్తపల్లి ఎస్ఐ హరిప్రసాద్ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు సీఐ నాగభూషన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సమయం అసన్నమవుతున్న వేళ గ్రామాలలో ప్రజలందరు ఎన్నికల నియామావళిని దృష్టి లో ఉంచుకొని అల్లర్లకు, ఘర్షణలకు, గొడవలకు పోకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా యువత ఎక్కువగా సెల్‌పొన్ వాడకం వల్ల తప్పుదు త్రోవలో నడుస్తున్నారన్నారు. సెల్‌పొన్ తప్పుడు వాడకం వల్ల సైబర్ నేరాగాల్ల ఉచ్చులో పడకుండ ఉండాలన్నారు. మండలంలో వాహనదారులు నియమ నిబంధనలు పాటించి సరైన దృవ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ప్రజలందరు కలిసి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొవాలన్నారు. వాటి ద్వారా నేరాలను అరికట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉమ్రా యాత్ర విజయవంతం కావాలి - మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి 22, ప్రభాత వార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన ఖాజీ సాహెబ్, దస్తగిరిస్వామి దర్గా పీఠాధిపతి ఖాజీ సయ్యద్ ముక్తి అబ్దాల్ సాహెబ్ వెలుతున్న ఉమ్రా యాత్ర విజయవంతంగా పూర్తి కావాలని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన నేటి నుంచి 25 రోజులపాటు దైవప్రార్థన నిమిత్తం ఉమ్రా, మక్కా, బాగ్దాద్ వెలుతున్న సందర్భంగా అబ్దాల్ సాహెబ్‌ను బుధవారం రాత్రి మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా హజరత్ మహబూబ్ సుభాని దర్గాలో బీసీ రాజారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఫాతేహాలను సమర్పించారు. అనంతరం సాహెబ్‌తో ఆత్మీయ సమావేశమై చేయబోతున్న యాత్ర వివరాలను అడిగి తెలుసుకుని పూలమాలలువేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పీఠాధిపతి ఇచ్చిన అతిధ్యాన్ని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి స్వీకరించారు. బీసీ రాజారెడ్డి వెంట పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు, బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, వెల్‌కమ్ ఫోటోస్టూడియో అల్తాఫ్ ఉన్నారు.

## ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తవ్వాలి - కాటసాని ఓబుళరెడ్డి



**బనగానపల్లె, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని జెండావాలె సాహెబ్ సయ్యద్ అబ్దాల్ ఉసేన్ సాహెబ్ ఖాద్రీ 120 మంది భక్తులతో కలిసి 25 రోజులపాటు మక్కా, బాగ్దాద్ లాంటి ఇస్లామిక్ ఆధ్యాత్మిక యాత్ర ఉమ్రాకు గురువారం ఉదయం బయలు దేరుతున్న సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనేత కాటసాని ఓబుళరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువకప్పి పూలమాలలతో సత్కరించి ఉమ్రా యాత్రకు సాగనంపారు. ఈ కార్యక్రమంలో కలాం, ముక్తియార్, షాషా, మహమ్మద్ ఉసేన్, రసూల్, పాపిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, అను, కోనేటి దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎల్‌సికి మార్చి 10 వరకు తాగునీరు

**హొళగుంద, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** తుంగభద్ర డ్యాం నుండి తాగునీరు అవసరం నిమిత్తం ఈ నెల 19వ తేదీ నుండి మార్చి 10వ తేదీ వరకు 700క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు మాజీ నీటి సంఘం అధ్యక్షులు తప్పెట రామిరెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న తుంగభద్ర బోర్డు అధికారులు ఎల్ఎల్‌సి కాలువకు తాగునీరు విడుదల చేయడం జరిగిందని ఈ నీటిని పశుపక్షాదుల కోసం అలాగే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నీటిని స్టోరేజ్ చేసుకోవాలన్నారు. ఆంధ్రా వాటా ఇంకా రెండున్నర టిఎంసిలు రావాల్సి ఉండగా ప్రస్తుతం నీరు విడుదల చేయడం వల్ల ఆంధ్రా వాటా కింద కేవలం ఒక టిఎంసి మాత్రమే ఖర్చువుతాయని ఇంకా మిగిలిన ఒకటిన్నర టిఎంసిని ఏప్రిల్ నెలలో తాగునీటి కోసం తుంగభద్ర బోర్డు అధికారులతో చర్చించి విడుదల చేయించుకోవడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. నీటిని వృధా చేయకుండ ఉపయోగించుకోవాలన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



కర్నూలు విద్య, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: నిత్యం క్రీడలు అడడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా చదువుల్లో రాణిస్తారని ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ తెలిపారు. టైకాండో బెల్ట్ గ్రేడింగ్ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎజిఎం రమేష్‌కుమార్ అదేశాల మేరకు స్థానిక మాదవనగర్‌లోని నారాయణ పాఠశాలలో గురువారం అభినందన సభ నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడలు ప్రతిరోజు సాధన చేస్తే శారీరక ధృడత్వం పొంది ఆటలపై అసక్తి పెంచుకుంటారన్నారు. గ్రేడింగ్ పోటీల్లో నారాయణ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శించి ఎల్లో బెల్ట్, గ్రీన్ బెల్ట్‌లను సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ దుర్గాలక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధాలు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛను హరించడం హేయమైన చర్య-ఏపియుడబ్ల్యూజె



**వెల్దుర్తి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :** పత్రికా స్వేచ్ఛను హరించడం హేయమైన చర్య అని ఏపియుడబ్ల్యూజె పత్తికొండ నియోజకవర్గ, మండల నాయకులు ఆర్. చంద్రశేఖర్‌రావు, ఓమేంద్రలు అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ఏపియుడబ్ల్యూజె మండల నాయకులు, జర్నలిస్టులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభత ్వంలో జర్నలిస్టులపై, పత్రికా కార్యాలయాలపై వరుసదాడులు జరుగుతున్నాయన్నారు. వైకాపా నాయకులు, అల్లరిమూకలు అనంతపురం జిల్లా రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్టుపై దాడి ఘటన మరువక ముందే, కర్నూలు ఈనాడు కార్యాలయంపై దాడి, మద్దికెరలో ఆంధ్రజ్యోతి విలేఖరి వీరశేఖర్‌పై దాడికి యత్నించడం విచారకరమన్నారు. వార్తలు రాస్తే దాడులు చేయడం సమంజసం కాదన్నారు. మీకు తప్పు అనిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని ఇలా చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా జర్నలిస్టు రక్షణ చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజె పత్తికొండ నియోజకవర్గ, మండల నాయకులు ఆర్. చంద్రశేఖర్‌రావు, ఓమేంద్ర, మండల అధ్యక్షులు షేక్. అమీర్, నాయకులు సుదర్శన్‌రెడ్డి, ఈశ్వరయ్య, నజీర్, దస్తు, రాజు, చిన్న, అంజి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాతనకు ఎమ్మెల్యే రాక

**తుగ్గలి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాతన గ్రామానికి నేడు పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ వస్తున్నారని ఆ గ్రామ వైసిపి నాయకులు మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సాయంత్రం 3.30గంటలకు నూతన సచివాలయం, వైఎస్సార్ హెల్త్ సెంటర్, రైతుభరోసా క్దేంద్రం, రాతన నుండి రాతన కొత్తూరు వరకు నూతనంగా వేసిన బిటి రోడ్డుల ప్రారంభోత్సవానికి పత్తికొండ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారన్నారు. దీంతో మండలంలోని వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

